మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రంగా పియు

**తగు ఏర్పాట్లు చేయాలి : మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్**





కళాశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రవినాయక్, ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు సంబంధిత అధికారులతో కలిసి యూనివర్సిటీలో ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలకు సంబంధించి, యూనివర్సిటీ ఫార్మాసూటికల్ సైన్సెస్ భవనంలో షాద్‌నగర్, లైబ్రరీ భవనంలో కొడంగల్, ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్‌లో నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లు పరిశీలించిఅధికారులకు సూచనలు చేశారు.ఇందులో భాగంగా స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు చేశారు. సర్వే ల్యాండ్ రికార్డ్సు అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్, డిఎస్పీ (డిసిఆర్‌బి) రమణారెడ్డి, అధికారులు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యం

- **ఆర్థిక వ్యవస్థను అగ్ర స్థానంలో ఉంచిన ఘనత ప్రధాని మోడీకే దక్కింది : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** దేశంలోనే సుస్థిర పాలన అందించే సత్తా, ఆర్థిక వ్యవస్థను అగ్ర భాగాన నిలిపిన ఘనత బీజేపీ పార్టీ నరేంద్రమోడీతోనే సాధ్యమని ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు బీజేపీ పార్టీ ప్రధాని మోడీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ప్రజలకు దగ్గర అవ్వడానికి బీజేపీ పార్టీ విజయ సంకల్పయాత్ర చేపడుతుందన్నారు. ప్రపంచ దేశాల్లో కరోనా కష్టంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ప్రజలకు భద్రత రక్షణ కల్పిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు భారం పడకుండా పాలన చేసిన మోడీని మూడోసారి ముచ్చటగా ప్రధానిని చేయాలన్నారు. వికసిత్ భారత్ ద్వారా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను విజయ సంకల్ప యాత్ర వివరిస్తుందన్నారు. జాతీయ రహదారులతో రవాణా రంగాన్ని మెరుగుపరిచారన్నారు. త్వరలో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ని స్థానాలు బీజేపీ కైవసం చేసుకుంటుందన్నారు.వచ్చే ఎన్నికల్లో బీజేపీ మధ్య కాంగ్రెస్ పార్టీ మధ్యలోనే పోటీ ఉంటుందన్నారు. రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ కల్వకుర్తిలో నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర పెద్ద ఎత్తున ప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. సమావేశంలో సంకల్ప యాత్ర కోఆర్డినేటర్ శ్రీవర్ధన్‌రెడ్డి, బంగారు శృతి, సుధాకర్‌రావు, దిలీప్‌చారి, శేఖర్‌రెడ్డి, హరిప్రసాద్,దుర్గప్రసాద్, శేఖర్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, కృష్ణయాదవ్, నర్సారెడ్డి, కృష్ణగౌడ్, రవిగౌడ్, అభిలాష్‌రెడ్డి, సురేందర్‌గౌడ్ ఉన్నారు.

# ఎన్నికల లబ్ధి కోసమే సంకల్ప యాత్ర

- **పాలమూరుకు డికె అరుణ జాతీయ హోదా తెచ్చి ఓట్లు అడగాలి**
- **టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత**



మాట్లాడుతున్న కల్వ సుజాత

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికే బిజెపి సంకల్ప యాత్రలు చేపట్టిందని టిపిసిసి అధికార ప్రతినిధి కల్వ సుజాత ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సంకల్ప యాత్రలో కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్న డికె అరుణ పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చి ఎన్నికల్లో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు బిజెపి ఈ పదేళ్లలో తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకు కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేస్తూ, ప్రజలను మభ్యపెడుతూ యాత్రలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పదేళ్ల కాలంలో పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో ఎందుకు ప్రయత్నించలేదన్నారు. జిల్లాలో కాంగ్రెస్ హయాంలోనే కట్టిన ప్రాజెక్టుల వల్లే సాగునీరు అందుతున్న విషయం మీకు తెలియదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కనుమరుగైపోతుందని, అందుకోసం బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మరో అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి విద్యార్థి దశనుంచి పార్టీలో ఉండి ఒకే సిద్ధాంతం కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. బిజెపిలో సీట్లు అడుగుతున్న డికె అరుణ, జితెందర్‌రెడ్డిలు ఇప్పటివరకు ఎన్నిపార్టీలజెండాలు మార్చాకో ప్రజలకు తెలుసన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై బిజెపిజాతీయ నాయకత్వం వివక్ష చూపిస్తుంటే ఇక్కడి నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అధిక సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని,దేశంలో రాహుల్‌గాంధి ప్రధాని కావడం ఖాయమని అన్నారు. సమావేశంలో జిల్లా మీడియా సెల్ సిజె బెనహర్, నాయకులు సాయిబాబా లింగంనాయక్, అవేజ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘాటు తగ్గిన మిర్చి..

- **గిట్టుబాటు ధరలు లేక కోల్డ్ స్టోరేజ్‌లకు క్యూ కడుతున్న మిర్చి ట్రాక్టర్లు**
- **ఆందోళనలో అన్నదాతలు**

**అలంపూర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది అలంపూర్ నియోజకవర్గంలో మిర్చి పంటను రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మిర్చి దిగుబడి తగ్గింది. మిర్చి సాగుకు రైతులు కనీసం ఎకరాకు దాదాపు 70 వేల నుంచి లక్ష రూపాయలు వరకు పెట్టుబడి ఖర్చు అవుతుందని రైతులు వాపోయారు. ఈ సంవత్సరం పంట దిగుబడులు మాత్రం ఎకరాకు 3 నుంచి 10 క్వింటాలు మాత్రమే వచ్చిందని రైతులు వాపోతున్నారు. గత ఏడాది మిర్చికి మంచి డిమాండు ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ఆశతో ఎక్కువ విస్తీర్ణంలో మిర్చి పంటను సాగు చేశారు. పంటకు అప్పులు చేసి సాగు చేశారు. అందుకు తగినట్లు బహిరంగ మార్కెట్లో మిర్చికి గిట్టుబాటు ధరలు లేవని దిగుబడి, ధరలు తగ్గి సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేట్లు లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రోజులు తరబడి కల్లాల మిర్చి నిల్వలు ఉంచితే మిర్చి రంగు మారి ఇంకా నష్టపోయే ప్రమాదం ఉందని గంత్యతరం లేక మిర్చికి ట్రాక్టర్ల ద్వారా కోల్డ్ స్టోరేజ్‌లకు తరలిస్తున్నారు. కోల్డ్ స్టోరేజిల వద్ద మిర్చి ట్రాక్టర్లు బారులు చూసి ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతుల కష్టాలు వర్ణనాతీతమని చెప్పొచ్చు.



# పార్లమెంట్ ఎన్నికలకు నోడల్ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి

- **వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంటు ఎన్నికలకు నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను నిబద్ధతతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంటు ఎన్నికల సంసిద్ధతపై అదనపు కలెక్టర్ యం.నగేశ్ తో కలిసి నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి విధుల పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను,బాధ్యతలను ఎన్నికల నిబంధనల ప్రకారం బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి ఒక్కఅధికారి ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి పేజిని తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఎన్నికల విధులు సక్రమంగా పూర్తి చేసేందుకు నోడల్ అధికారులు అవసరమైన సిబ్బందిని ముందుగానే ఎంపిక చేసుకుని వారికి సరైన శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. ఎన్నికల విధుల్లో అధికారులు ఎలాంటి పక్షపాతం నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. వచ్చే వారం రోజుల్లో సెక్టార్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలట్‌కు సంబంధించి సమస్యలు లేకుంగా చూడాలని సూచించారు. శాంతి భద్రతాల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు.అధికారులంతా సమన్వయం చేసుకుని ఎన్నికల విధులు నిర్వహించాలని,అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చని చెప్పారు. ఓటు ప్రధాన్యాత ఓటు హక్కుపై కళాశాలల్లో స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సి విజిల్ ఫిర్యాదులు స్వీకరణ పోస్టల్ బ్యాలెట్‌అలాగే పోలింగ్‌కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈవీఎంల తరలింపు, అదే విధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావాల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు.నోడల్ అధికారులందరిని జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని, ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు.ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందని, అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యం.నగేశ్, ఆర్డీవో పద్మావతి, అందరు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటరు జాబితా సిద్ధం

- **నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**




అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** జిల్లాలోని నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఓటరు జాబితాలను పారదర్శకంగా తయారు చేయడం జరిగిందని నారాయణపేట జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లను పూర్తిగా తొలగించడం జరిగింది, అలాగే పేరు, చిరునామా, పుట్టిన తేది వివరాలను సరి చేయడం జరిగిందని చెప్పారు. ఒకే ఓటరు పేరు రెండు పోలింగ్ కేంద్రాలలో ఉండకుండా జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈవిఎంలు, వివి ప్యాట్ల గురించి కలెక్టర్ వివరించారు. పార్లమెంట్ ఎన్నికలకు ఈవిఎంలు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. నారాయణపేట నియోజకవర్గంలో 977 మంది, మక్తల్ నియోజకవర్గంలో 950 డబుల్ ఓటర్లను తొలగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలో తొలగించిన ఓటర్ల లిస్టు ఇవ్వాలని ఆ నియోజకవర్గానికి చెందిన రాజకీయ పార్టీ నాయకుడొకరు కలెక్టర్‌ను కోరారు. మక్తల్‌తో పాటు నారాయణపేట నియోజకవర్గంలోనూ తొలగించిన డబుల్ ఓటర్ల లిస్టులను వచ్చే సమావేశంలో ఇస్తామని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్,వివిధ రాజకీయపార్టీలకు చెందిన నాయకులు బొదిగల శ్రీనివాస్, రఘురామయ్యగౌడ్, యూసుఫ్ తాజ్, వెంకట్రాంరెడ్డి, శ్యామచ్ చౌదరి, ఎన్నికల విభాగానికి చెందిన రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** జిల్లాలో మెడికల్ కళాశాల నిర్వ హణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. శనివారం నారాయణపేట మండలంలోని అప్పక్‌పల్లి వద్ద నిర్మిస్తున్న నూతన జిల్లా ఆసుపత్రి భవనంలో కొనసాగుతున్న మెడికల్ కళాశాల వసతి, సౌకర్యాల పనులను పరిశీలించారు. నూతన జిల్లా ఆసుపత్రి భవనంలోని రెండో అంతస్తులో 50 మంది విద్యార్థులతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి ప్రారంభించాలని నిర్ణయించిన కలెక్టర్ అందుకు కావాల్సిన తరగతి గదులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపన్యాసకుల గదులు, లైబ్రరీ, ల్యాబ్‌లు, అడ్మిన్ బ్లాక్, అనాటమి డిపార్టుమెంట్, ఫిజియాలజీ, బయో కెమిస్టు, ల్యాబ్‌లు, లెక్చర్ హాల్స్, ప్రొఫెసర్ రూమ్స్,ట్యూటర్ రూమ్స్,డెమోరూమ్స్‌ను పనులు ఎంత వరకు వచ్చాయని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గదులన్నింటిని తిరిగి పనులను చూశారు. నిర్మాణ పనులను మరింత వేగిరం చేయాలని ఆదేశించారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

- **స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్**



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**నారాయణపేట,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** జిల్లాలో తాగునీటి సమ స్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. శనివారం సాయం త్రం జిల్లా కలెక్టరేట్‌లోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో తాగునీరు వేసవి ప్రణాళికపై డిపిఒ, మిషన్ భగీరథ అధికారులు, ఎంపిడిఒలు, ఎంపిలు, ఏఈలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండలాలు, గ్రామాల వారిగా తాగునీటి సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని దామరగిద్ద, మద్దూరు, కోస్గి, నారాయణపేట, మక్తల్, ఉట్కూర్,మాగనూరు, కృష్ణ, మరికల్, ధన్వాడ మండలంలోని గ్రామాలలో బల్క్‌నీటి సరఫరా జరుగుతుందా లేదా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏఏ గ్రామాలలో తాగునీటి సమస్య ఉందో గుర్తించి వీలైనంత తొందరగా ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. దామరగిద్ద మండలంలోని ఏడు గ్రామాలు, ధన్వాడ మండలంలోని నాలుగు గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను అక్కడి స్థానిక నీటి వనరులను వినియోగించుకుని పరిష్కరించాలని ఆయా మండలాల ఎంపిడిఒలు ఏఈలను ఆదేశించారు. తాగునీటి పైప్‌లైన్ ఉన్నా కనెక్షన్ ఇవ్వని ఇళ్లు ఎన్ని? కనెక్షన్‌లు ఉన్నా తాగునీటి సరఫరా జరగని గ్రామాలు ఎన్ని? పైప్‌లైన్ మరమ్మతులు చేయాల్సిన గ్రామాలు, కొత్త పైప్‌లైన్ వేయాల్సిన గ్రామాలను గుర్తించి వాటికి భగీరథ ఏఈలతో టెక్నికల్ ఎస్టిమేట్లు వేయించి, గ్రామ పంచాయతీ నిధులు, లేదా జనరల్ ఫండ్, ఎస్ఎఫ్‌సి ద్వారా ఆయా సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఎంపిడిఓలను అదనపు కలెక్టర్ ఆదేశించారు. మార్చి రెండో వారం కల్లా సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించాలన్నారు. ఈ వేసవిలో జిల్లాలోని ఏ ఒక్క గ్రామ పంచాయతీలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా జరగకపోతే రిజిస్టర్‌లో నమోదు చేసి జిల్లా పంచాయతీ అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ ఎంపిడిఓ, ఏఈఓ, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, మిషన్ భగీరథ డీఈ, ఏఈలు, జిల్లాకు చెందిన ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# చేతి వృత్తుల వారిని, హస్తకళాకారులను ఆర్థికంగా బలోపేతానికి చర్యలు

- **గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**



**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** సంప్రదాయ చేతి వృత్తుల వారిని, హస్తకళాకారులను అన్ని విధాలుగా ప్రోత్సాహిస్తూ, వారి యొక్క నైపుణ్యాలను పెంపొందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మయోజన పథకం పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా స్థాయి అవగాహన సదస్సు మంగళవారం 27వ తేదిన హోటల్ అక్షయ గ్రాండ్,గద్వాల్ నందు ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్) అభివృద్ధి కార్యాలయం, హైదరాబాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గద్వాల్ సహకారంతో నిర్వహించబడుతుందని ఎంఎస్ఎంఈ సహాయ సంచాలకులు బి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పథకం ఉద్దేశ్యాలు, ప్రయోజనాలను వివరించబడునని, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కమ్మరులు, స్వర్ణకారులు,వడ్రంగులు,శిల్పులు, చేతి వృత్తులవారు, హస్తకళాకారుల వంటి 18కేటగిరిలలో పనిచేస్తున్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చన్నారు.శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువికరణ పత్రం, గుర్తింపు కార్డు జారీ చేయబడుతుందన్నారు. అంతేకాకుండా వృత్తి పరికరాలు సమకూర్చుకునేందుకు వీలుగా టూలన కిట్ కోసం 15000 రూపాయల ఆర్థిక సహాయంఅందిస్తారని తెలిపారు.లబ్ధిదారులు నామ మాత్రంగా కేవలం ఐదు శాతం వడ్డీపై రుణసదుపాయం పొందవచ్చని ఆయన తెలిపారు. విశ్వకర్మలు తయారు చేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎంఎస్ఎంఈ కృషి చేస్తుందని అన్నారు. ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీఎం విశ్వకర్మ పథకం గురించి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందాలన్నారు.

## భూదాన భూములను సంరక్షించాలి

**-సర్వోదయ మండలి రాష్ట్ర నాయకులు శంకర్‌నాయక్**




మాట్లాడుతున్న సర్వోదయ మండలి రాష్ట్ర నాయకులు శంకర్‌నాయక్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** భూదాన భూములు అన్యాక్రాంతం కాకుండా సంరక్షించాలని, భూదాన బోర్డును ఏర్పాటు చేయాలని సర్వోదయ మండలి రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సర్వోదయ మండలి రెండో మహాసభల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూదాన భూములు 1,79,200 ఎకరాల పైచిలుకు ఉన్నాయని, నిరుపేదలకు చెందాల్సిన భూదాన భూమి రాజకీయ నాయకులు, దొరల చేతుల్లోకి వెళ్లిందని ఆయన దుయ్యబట్టారు. 2014లో గత ప్రభుత్వం భూదాన బోర్డును రద్దు చేసి పేద ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. సర్వోదయ మండలి ముఖ్య ఉద్దేశ్యం భూములు లేని నిరుపేదలకు భూదాన భూములు పంచి పెట్టాలని, లేని యెడల రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేపడుతామన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో చాలా మంది పేద ప్రజలు ఉన్నారని, భూదాన భూములు వారికి దక్కే విధంగా మా సంస్థ పని చేస్తుందన్నారు. గత కొన్ని రోజుల క్రితం సీఎం రేవంత్‌రెడ్డికి సమస్యను వివరిస్తే సానుకూలంగా స్పందించి భరోసా కల్పించారన్నారు. కార్యక్రమంలో గిరి ప్రసాద్, అవుట వెంకటస్వామి, బండి లక్ష్మీపతి, దస్రు,రంగా,హన్మంతు,శ్రీను,సురేష్, శివకృష్ణ, నాగయ్య ఉన్నారు.

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డి



**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా వనపర్తి నియోజకవర్గం కు చెందిన మాజీ మంత్రి చిన్నారెడ్డిని నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.విద్యార్థి దశ నుండే రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న ఉన్న చిన్నారెడ్డి విద్యార్థి సంఘ నాయకుడు కొనసాగుతూ 1985లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేతగా బాధ్యతలు తీసుకొని పార్టీబలోపేతానికి తన వంతు కృషి చేస్తూ వచ్చారు. మొదటి సారి 1985లో వనపర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఫోటీ చేసి ఓటమి పాలై 1989లో ఎమ్మెల్యేగా గెలిచారు.1994 ఎన్ని కల్లో ఓటమి పాలై 1999,2004 ఎన్నికల్లో గెలుపొందారు.ఇదే సందర్భంలో మంత్రిగా పనిచేశారు.తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను తెలియజేసేలా వనపర్తిలో తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యే అందరిని ఆహ్వానించి సభ నిర్వహించి తెలంగాణ ఉద్యమానికి ఊపు ఇచ్చారు. 2014 ఎన్నికలో గెలిచారు.2018 ఎన్నికలో ఓటమి పాలు అయ్యా రు.అనంతరం జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఓటమి చెందారు.2023 ఎన్నికలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఫోటీ చేసేందుకు ఆసక్తి చూపారు. అనుకున్నట్లుగానే ఆయనకు టికెట్ కూడా వచ్చింది.చివరి నిమి షంలో టికెట్ మేఘారెడ్డికి దక్కింది. ఎన్నికలో మేఘారెడ్డిభారీ మెజార్టీతో గెలుపొందారు.పార్టీ అధిష్టానం, సిఎం రేవంత్‌రెడ్డితో ఉన్న సన్నిహిత సంబందాలతో చిన్నారెడ్డికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా పదవి దక్కింది, దీనితో ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతులకై కృషి

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు.శనివారం ఉమ్మడి మండల పరిధిలోని ముచ్చింతల, అప్పంపల్లి, దాసర్‌పల్లి, తిరుమలాపూర్ గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఒక్కో గ్రామంలో 10 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తుందని ఆయన తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసంరేవంత్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. అప్పంపల్లికి చెందిన బోయ చందుఎమ్మెల్యే సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలోఆయాగ్రామాలకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం బస్తాల చోరీకి విఫలయత్నం

**చిన్నంబావి,ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన 2500 మెట్రిక్ టన్నుల గోదాంలో శుక్రవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు డిసిఎం, బొలేరో వాహనంలో సుమారు 300ల బస్తాలను నింపి తరలిస్తుండగా చిన్నంబావి పోలీసులు పట్టుకున్నారు. రెండు వాహనాలను సీజ్ చేసి ,కొందరిని అదుపులోకి తీసుకున్నారు.ఈ విషయంపై పూర్తి వివరాలకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మండల పరిధిలో ఇప్పటివరకు సుమారు పదుల సంఖ్యలో దొంగతనాలు జరుగుతున్న నేటికి ఏ ఒక్క కేసును చేదించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదంతా అధికారుల కనుసన్నల్లో జరుగుతున్నట్లుగా ప్రజలు భావిస్తున్నారు. ఏదేమైనా గత మూడు నెలలుగా జరుగుతున్న దేవాలయాల చోరీ, ధాన్యం బస్తాలు, గొర్రెల దొంగతనాలు వరుస దొంగతనాలపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన పోలీస్ శాఖ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుంది.

## పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి కేటీఆర్ రాక...

**-కేటీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల**

**అచ్చంపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శనివారం బీకే ప్యాలెస్‌లో ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆంఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న తరుణంలో ఫంక్షన్‌హాల్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే సమావేశానికి తమ విధిగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు హాజరై విజయవంతం చేయాలనిగువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు తగరం శ్రీను, రమేష్ రావు, నాయకులు తదితరులు ఉన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేద్దాం

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో విజయ సంకల్పయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి హాజరై మాట్లాడుతూ 25వ తేదిన ఆదివారం ఉదయం 8 గంటలకు జిల్లాలో విజయ సంకల్ప యాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ యాత్ర ఎర్రవల్లి చౌరస్తా నుండి రోడ్డు షో ఉండవెల్లి, అల్లంపూర్ మీదుగా ఉంటుంది. అనంతరం జోగులాంబ అమ్మవారు దర్శనం అనంతరం వీధి సమావేశం, శాంతినగర్‌లో బహిరంగసభ, అయిజ పాత బస్టాండులో రోడ్డుషో, మల్దకల్ రోడ్డు షో, గద్వాల్‌లో రేపుసాయంత్రం 6గంటలకు పాత బస్టాండ్ దగ్గర బహి రంగ సభ ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారుశృతి, ఆదిలాబాద్ ఎమ్మెల్యేపాయల్ శంకర్ హాజరు కానున్న రని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధారెడ్డి, రవి కుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి శివారెడ్డి, గద్వాల అసెంబ్లీ ప్రభారీ రతంగ్ పాండు రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, మండల అధ్యక్షులు పాల్వాయి రాముడు, హనిమిరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెందొడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, బిజెపి సీనియర్‌నాయకులు,అనిల్,శ్యాం,పాండు,ఆసిఫ్ పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలి : ఎస్ఐ



**పెబ్బేరు ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ దేశ ఔనత్యానికి పాటుపడాలని ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి అన్నారు. సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న మాంటిసోరి పాఠశాల విద్యార్థులకు శనివారం ఎస్సై ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా మల్లారెడ్డి గూడెం మండలంలోని చింతలపాలెం గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొన్న రిషిత, అశ్వినిలకు అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీడాల్లో రాణించి వారి లక్ష్యాన్ని నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రగౌడ్, పిఈటీ మహేశ్, ఉపాధ్యాయులు బందం పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం



**వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** ప్రతి ఒక్క విద్యార్థి ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకుని, ఎన్నికల్లో దాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్వీప్ నోడల్ అధికారి రామమహేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలతో విద్యార్థుల్లో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు స్వీప్ క్యాంపస్ అంబాసిడర్స్ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటర్, డిగ్రీ కాలేజీ నుంచి ఇద్దరు విద్యార్థులను క్యాంపస్ అంబాసిడర్లుగా ఎంపిక చేసి వారికి ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఇక్కడ అవగాహన పొందిన క్యాంపస్ అంబాసిడర్లు తిరిగి వారి కళాశాలల్లోని విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేస్తారని రామమహేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, డీసీపీఓ రాంబాబు, డీఈచ్ఈడబ్ల్యూవో భాస్కర్, తహసీల్దార్ యాదగిరి, ఈడీఎం పాల్గొన్నారు.

## ఎల్ఓసీ లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గద్వాల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె. టి దొడ్డి మండలం పరిధిలోని మైలగడ్డ జయన్న తండ్రి పోలన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష 50 వేలు రూపాయిలు లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీలు ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్. గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్ , సరస్వతి ఉన్నత పాఠశాల కరెస్పాండెంట్ మాకం బీచుపల్లి, అబ్రహం ఉన్నత పాఠశాల కరెస్పాండెంట్ అబ్రహం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



కోదండపురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై ఎం.స్వాతి

**ఇటిక్యాల ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాలలో శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు గ్రామాలలో సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని పల్లెలు ప్రశాంతంగా ఉండేలా చూడాలని కోదండపురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై ఎం.స్వాతి ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని కోదండపురం పోలీ స్ స్టేషన్‌కు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుండి మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఎర్రవల్లి మండల కోదండపురం పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా ఎం.స్వాతి బదిలీ పై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై స్వాతి ప్రభాతవార్తతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోని ప్రజలకు ఏ ఇబ్బందులు వచ్చినా బీసీలకు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని గ్రామాలలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా సోదం భావంతో కలిసి ఉంటూ ప్రజలందరూ సహకరించాలని ఎస్సై కోరారు. అంతకుముందు పది రోజుల క్రితం ఇదే పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రజిత బదిలి పై వెళ్లిన సంగతి తెలిసిందే.

## జములమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



ఆర్ఓబీపై ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందులు ఎదురుకున్న భక్తులు

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం సమీపంలో గద్వాల, కర్నూల్, హైదరాబాద్‌రోడ్డు పై ఉన్న జములమ్మ జాతర సందర్భంగా శనివారం పౌర్ణమి కావడంతో వేలాది మంది భక్తులు తరలిరావడంతో ట్రాఫిక్ సమస్యతో భక్తులు ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. పట్టణం నుండిప్రధాన రహదారి రైల్వే బ్రిడ్జి పై బస్సు పంచర్ కావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. జములమ్మ ఉత్స వాలు ఉండగా కర్ణాటక, కర్నూల్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రాల ఇతర రాష్ట్రల నుండి భక్తులు తరలి రావడం ప్రధాన రహదారి ఆర్వోబి కావడంతో బస్సు ఆర్వోబి పై నిలిచిపోవడంతో ఒక్కసారిగా సమస్య వచ్చి పడింది. కర్ణాటక, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కృష్ణ బ్రిడ్జి పనులు జరుగు తుండటంతో భారీ వాహనాలు ఇదే మార్గం గుండా వెళ్లానున్న నేపథ్యంలో కిలోమీటర్లు కొద్ది వాహనాలు నిలిచిపోయాయి. భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

## గోపాలపేటలో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**గోపాల్‌పేట, ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** పల్లెలు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసింది. వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలో సిసి రోడ్ల నిర్మాణాలకు రూ.42 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం గోపాలపేట మండల కేంద్రానికి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే మెగా రెడ్డికి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. గోపాలపేట మండల కేంద్రంలోని బసవన్న కాలనీ నుంచి ఎస్సీ కాలనీ వరకు సిసి రోడ్డు నిర్మాణం అదే విధంగా గాంధీ సమీపం నుంచి అంబేద్కర్ కాలనీ వరకు, ఎర్రగట్టు తండాలో సీసీ రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈసిసి రోడ్ల గాను 42 లక్షలు మంజూరు అయ్యాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సత్యశీలారెడ్డి, మాట్లాడుతూ అవినీతి పాలన నుంచి వెలుగులోకి వచ్చామని ఇకనుంచి ప్రతి మనిషికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మండల కేంద్రంతో పాటు వనపర్తి జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టౌన్ అధ్యక్షులు శివన్న, ఉపాధ్యక్షులు నాగశేషి, మేస్త్రి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు తప్పకుండా యూనిఫామ్ ధరించాలి



**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శనివారం ఉదయం దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటో, బస్సు డ్రైవర్లకు దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వసంత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై వసంత మాట్లాడుతూ ఆటో, బస్సు డ్రైవర్లు వాహనాలు నడిపే సమ యంలో యూనిఫామ్ ధరించాలని, ప్రతి వాహనదారులు సరైన ధృవ పత్రాలు ఆర్‌సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని సూచిం చారు. అలాగే పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కిం చుకోరాదని, డ్రైవింగ్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, మద్యపానం సేవించి వాహ నాలు నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయ రాదని డ్రైవర్లకు సూచించారు. వాహనాలు రోడ్డుపైనే నిలిపి ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించరాదని తెలిపారు. విద్యార్థులను, కూలీలను పరిమితికి మంచి ఆటోలలో ఎక్కించుకుంటే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చ రించారు. అలాగే డ్రైవింగ్ చేసే సమయంలో ఎవరైనా అపరిచిత, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే దామరగిద్ద ఎస్సై నంబర్ 87126 70405 లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరిం చాలని ఎస్సై కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

**ప్రేక్షకపాత్ర పోషిస్తున్న మండస్థాయి నివారణ శాఖ అధికారులు?**



ఇసుక తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్న టిప్పర్లు



మొలగర వద్ద ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** తమ వాగు పరిసర ప్రాంతంలో ఉన్న పొలాలకు ఉన్న బోరుబావి నుంచి సాగునీరు అందించేందుకు అండగా నిలిచిన దుందుభి వాగు నుంచి అక్రమ దారుల ఆగడాలతో అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని ఏకంగా గ్రామస్తులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మొలగర గ్రామ సమీ పంలో ప్రవహిస్తున్న దుందుభి వాగునుంచి ఏకంగా టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించడంతో ఆగ్రహించిన గ్రామస్తులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నారు. ప్రభుత్వ పనుల నిమిత్తం నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలంలో పనులు చేపడుతున్నారనిఏకంగా టిప్పర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. దీంతో గ్రామస్తులు అమ్రాబాద్ మండలంలో ఎక్కడ పనులు జరుగుతున్నాయో చూయించాలని పట్టుబట్టారు. శుక్రవారం దందుభి వాగు నుంచి ఏకంగావందల సంఖ్యలో ట్రాక్టర్లతోపాటు టిప్పర్లు రావడంతో గ్రామస్తులు ఏకతాటిగా ఎదురుదాడికి దిగారు. ఎవరి కోసం, ఎందుకు కోసం తమ ప్రాంతాల్లో ఉన్న ఇసుకను తరలిం చడం ఎంతవరకు సమంజసమని, సిసి రోడ్లకు సరిపడా ఇసుకను తీసు కెళ్లిన అభ్యంతరం లేదని ఏకంగా దుందుభిని తోడేయడానికి తోడేన్లు దిగడం సరికాదని వారు వాపోయారు. ఇది మా ఇష్టం అంటూ మాఫియాదారులు మండలస్థాయి అధికారులు ప్రేక్షక స్థాయిలో పాత్ర పోషిస్తున్నారు. గత ప్రభుత్వంల ఇలాంటి దోపిడీకి గురవుతున్నామని భావించి ఎన్నికల సమయంలో సరైన గుణపాఠం చెప్పినప్పటికిని, ప్రస్తుత ప్రభుత్వంలోఇలాంటి దోపిడికి గురి కావడం తాము సహించమని వారు ఆగ్రహించారు. గ్రామస్తులే ఏకధాటిగా అడ్డుకోవడంతో మాఫియా ఖంగుతిన్నారు. తాము అధికారంలో ఉన్నాం ఎవరు ఏమి చేయలేరు. ఇది మా ఇష్టం అని కొంత మంది నాయకులు ఉగ్రరూపం దాల్చడంతో తమ గ్రామానికి జరుగుతున్న అన్యాయంపై గ్రామస్తులు తీవ్రంగా ఆవేదన వ్యక్త చేశారు. మండలస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి రైతులకు అన్యాయం చేయాలని రైతులు కోరారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి : వసతి గృహ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్**



వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న వసతి గృహా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వసతి గృహ స్పెషల్ ఆఫీసర్ (ఆడిట్ ఆఫీసర్) శ్రీనివాస్ అన్నారు. శనివారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రత్యేక తరగతులకు గైరాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హాజరు శాతం తగ్గకుండా చూడాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు. విద్యార్థులు ఏఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చని అన్నారు. సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు అంతకుముందు వసతి గృహ పరిసర ప్రాంతాలు వంటగది రికార్డులను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి రుచి చూశా విద్యార్థులు భోజనానికి ముందు తర్వాత చేతులు సబ్బుతో కడుకోవాలని అన్నారు. మెనూపకారంగా నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోవసతి గృహసంక్షేమ అధికారి ఎస్.ఆంజనేయులు వసతి గృహ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం నిరసన



**ఆత్మకూర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున హక్కుల సాధన కోసం రైతుల చట్టాలు అమలు చేయాలంటూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం రైతులపై ధమనకాండ కొనసాగిస్తూ రైతుల మరణాలకు కారణం అవుతుండడం ఎంతవరకు సమంజసమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశ రాజధాని దగ్గరగా కొనసాగుతున్న రైతుల నిరవధిక సమ్మెకు మద్దతుగా శనివారం ఆత్మకూరు మం డలంలోని మూలమల్ల గుంటిపల్లి గ్రామాలలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పై గ్రామాలలో ఉపాధి హామీ విధులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెళ్లి రైతులపై బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తున్న తమన కాండను తీవ్రంగా ప్రతిఘటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లుగా గతసంవత్స రం ప్రకటించి తీరా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎన్నికలు పూర్తయిన వెంటనే ఇచ్చిన హామీని తుంగలో తొక్కి నల్ల చట్టాలను రైతులను బలవంతంగా కొనసాగించడం ఎంతవరకు సమం జసమని ఆయన ప్రశ్నించారు. రైతులపై పెట్టిన టువంటి అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని లేనిపక్షంలో తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అజయ్, రఘు తదితరులతో పాటుగా పలువురు రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన చేస్తున్న పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు కృష్ణపోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ ప్రధాన చౌరస్తాలో ప్రయాణీకులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని ప్రయాణం చేసే సమయంలో తమకు సంబంధించిన విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై సురేంద్రాబాబు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే టోల్‌ఫ్రీ నంబర్ 1930 లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే ప్రయాణాలు చేసేటప్పుడు లగేజ్ బ్యాగులు, పర్సు, మొబైల్‌ఫోన్లు, విలువైన ఆభరణాలు జాగ్రత్తగా ఉంచుకోవాలని ప్రయాణం చేసే సమయంలో ఎవరిని నమ్మరాదని, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని ఎవరిపైనైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచాం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్సై సురేందర్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ భరత్, హోంగార్డు ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె



సమ్మె చేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ఆలిండియా రీజినల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నాగర్‌కర్నూల్ ప్రాంతీయ ఉద్యోగులు తమ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించడానికి అవసరమైన బ్యాంక్ సిబ్బందిని కల్పించాలని, పని ఒత్తిడి తీవ్రతను తగ్గించాలని కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ఖాళీ ఉన్న ఉద్యోగాలను భర్తి చేయాలని డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా నాగర్‌కర్నూల్ ప్రాంతీయ కార్యాలయం ముందు బ్యాంక్ ఉద్యోగులతో సమ్మె నిర్వహించారు. డిమాడ్ల సాధనకై రీజినల్ మేనేజర్ వారణాసి రంజిత్‌కు వినతి పత్రం అందించారు. ఈ సమ్మెలో బ్యాంక్ అధికారి అసోసియేషన్ రిజనల్ సెక్రటరి రాంభూపాల్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ జనరల్ సెక్రటరి శ్రీనివాస్‌యాదవ్, ఎంప్లాయిస్ అసోసియేషన్‌రీజనల్‌సెక్రటరి జితేంద్ర, బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్, రిప్రజెంటేటివ్‌లింగయ్య, బ్యాంక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓటరు అవగాహనపై కార్యక్రమం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలోపట్టణంలోని శనివారంగాంధీనగర్‌లో ఇంటింటా తిరుగుతూ ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్నిబృందం సభ్యులు శివ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగాఅధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ ఓటును రాజకీయ నాయకులు ఇచ్చే డబ్బులకు అమ్ముకోవద్దని, నిజమైన సేవచేసే ప్రజలసమస్యలు పరిష్కరించే నాయకుడిని ఎంపిక చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు చింటూ, హర్షిత్, సాయి భారత్ ఉన్నారు.




## ఘనంగా శ్రీతిమ్మప్ప స్వామి కళ్యాణం



**మల్దకల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ లక్ష్మీ, పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణమాన్య పట్వారి ప్రహ్లాదరావు, ఈఓ సత్యచంద్రారెడ్డి, ఆధ్వర్యంలో అర్చకులు భీమ్సేన్ చారి, మధుసూదనాచారి, రవినాగరాజు, శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం వేదమంత్రాల మధ్య నిర్వహించారు. కళ్యాణాన్ని గార్లదిన్నె గ్రామానికి చెందిన మంజుల తిరుమల్‌రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన కసాలక్ష్మి వేణుగోపాల్, చిన్నచింతరావులకు చెందిన వర్ల శ్రీనివాసులు, గద్వాలకు చెందిన మేఘన ధర్మతేజ, దన్వాడకు చెందిన మామిళ్ల మహేశ్ కుమార్ స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణం చేయించిన వారిని ఆలయ చైర్మన్ ఘనంగా సన్మానం చేశారు. అనంతరం భక్తులకు గార్లదిన్నె గ్రామానికి చెందిన హనుమంతురెడ్డి భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

## నూతన డిఎస్పిని కలిసిన మండల ప్రజా ప్రతినిధులు



**ఇటిక్యాల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీస్ శాఖలో బదిలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాలకు నూతన డిఎస్పీగా ఇటీవల సత్యనారాయణ బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టగా శనివారం మర్యాదపూర్వకంగా ఆయనను మండల జడ్పిటిసి హనుమంతురెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, షేక్‌పల్లి తాజా మాజీ సర్పంచురవీందర్‌రెడ్డి, కలిసి పూలబోకే అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## సుదీర్ఘ అనుభవం ఉన్న చిన్నారెడ్డికి పదవిరావడం హర్షదాయకం

**● వనపర్తి అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం అందిస్తాం: మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** సుదీర్ఘ అనుభవం ఉన్నచిన్నారెడ్డికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా పదవిరావడం హర్షదాయకమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వంలో అనుమతులు వచ్చి కార్యరూపం దాల్చని పనులను వేగిన పరచాలని. పార్టీలకు అతీతంగా ఈ ప్రాంతానికి మేలు జరగాలన్నదే మా ఆకాంక్ష అని, ఈ దిశగా బాధ్యత తీసుకుని పనిచేయాలని కోరుతున్నామన్నారు. పార్టీలువేరైనా ఈప్రాంతానికి మరింత మేలు జరగాలన్నదే ఆశయమని వనపర్తి అభివృద్ధి మరింత ముందుకుసాగాలని ఆయన కోరారు. దేశంలోనే కేవలం ఐదేళ్లలో ఏ నియోజకవర్గంలో చేయనంతఅభివృద్ధిచేశామని, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో వనపర్తిని అగ్రభాగానా నిలిపామని ఆయన గుర్తు చేశారు. ఆయా రంగాల్లోపెండింగులో ఉన్న, మొదలు పెట్టాల్సిన పనుల విష యంలో చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి ఒక ప్రకటన ద్వారా కోరారు.

## జీవో నెంబర్ 60 వెంటనే అమలు చేయాలి

**ఆత్మకూర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు సంబంధించిన జీవో నెంబర్ 60 తక్షణమే అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం రఘు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శనివారం మిషన్ భగీరథ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని న్యాయస్థానాలు పేర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. మిషన్ భగీరథ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం మూలంగా ఈ నెలలోనే నల్లగొండ జిల్లాలో మిషన్ భగీరథ కార్మికుడు ఆత్మహత్యకుపాల్పడ్డాడని ఆయనఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడంతోపాటుగా సకాలంలో వేతనాలు అందించి కార్మికులను ఆదుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన చిన్నారెడ్డికి అభినందనలు తెలిపిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు మాజీ మంత్రి డా. జిల్లెల్ల చిన్నారెడ్డికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం హర్షనీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు 40 యేళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితం లో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన డా.జీ.చిన్నారెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్యాబినెట్ హోదాతో కూడిన సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం కావడం వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పాటునిస్తుందని ఆయన ఆశభావం చేశారు, రాజకీయంగా ఎంతో అనుభావం గల చిన్నారెడ్డికి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం దక్కడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన

**కృష్ణ, ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** కృష్ణ మండలం ఖాన్‌దొడ్డి గ్రామంలో శనివారంసిసి రోడ్డు శంకుస్థాపన, పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మోహన్, రాజప్పగౌడ్, ఎంపిటిసి రాంచందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సందర్శన్, సంగోళ్ళ వెంకటేష్, పాపయ్య, నూకలి ఆంజనేయులు, ఎస్. తాయప్ప, తిప్పయ్య, అశోక్, శ్రీనివాస్, సీనియర్ సిటిజన్ బి. మల్లికార్జున్, సోషల్ మీడియా బి. తారేష్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**కొత్తకోట ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికె శ్రీను తమ్ముడు పవన్‌కుమార్ గురువారం రాత్రి ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదానికి గురై ప్రమాదవశాత్తు మరణించారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పవన్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఇదిలా ఉండగా పవన్‌కుమార్‌కు ప్రమాదానికి గురి చేసినగుర్తు తెలియని వాహనాన్ని వెంటనే గుర్తించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ఆలన్న కోరారు.

## నేడు చలో పాలమూరు

**కొత్తకోట, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనకై నేడు చలో పాలమూరు మాదిగల జోడో యాత్రను జయప్రదం చేయాలని మాదిగ జెఏసి జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాదిగ అన్నారు. శనివారం కొత్తకోట లో విలేకరులతో మాట్లాడుతూ మాదిగల పంతం బి.జే.పి.అంతం.యస్.సి.ల వర్గీకరణకు బి.జే.పి ప్రభుత్వం చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల జోడో యాత్రకు మహబూబ్‌నగర్ కు మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి వస్తున్నట్లు తెలిపారు. మాదిగ జే.ఏ.సి వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవినాయకత్వంలో మాదిగలకు12 శాతం రిజర్వేషన్ సాధనకై, మాదిగల పంతం.బి.జే.పి అంతం నినాదంతో ఈ నెల 21 నుంచి హైదరాబాద్, అమీర్ పేట్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం అయినా తొలి విడత జోడో యాత్ర మహబూబ్‌నగర్ కు ఫిబ్రవరి 25న, సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుంటుందని తెలిపారు. జిల్లాలోని మాదిగలు, యువకులు మహిళలు. మేధావులు, శ్రేయోభిలాషులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగులైన మాదిగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్‌లలో అన్యాయం జరగకుండా చూడాలనికేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యస్.సి. వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించకుంటే, వచ్చే ఈ సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలలోబి.జే.పి.ని రాజకీయంగా బొంద పెడతామనిబి.జే.పి.కేంద్రప్రభుత్వాన్నిహెచ్చరించారు. ఈ సమావేశంలో కొమ్ము అమర్, కళ్యాణ్, అనిల్, జేమ్స్, శ్యాంకుమార్, సిరివాటి నరసింహ, వినోద్, రవికుమార్, జిఆర్ కుమార్, మన్నెం యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్,ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** అభిమన్యురెడ్డిఓ వ్యక్తి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. శనివారం మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల జంగయ్య (35) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలిసి మృతికి సంతాపం తెలిపినా బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయం యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటయ్య, ఎంపిటిసి శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌శ్రీనివాస్‌రెడ్డి, నారాయణగౌడ్,వెంకట్‌రెడ్డి,బాల్‌చెన్నయ్య, వెంకటయ్యగౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ




బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పర్దీపూర్ గ్రామంలో శుక్రవారం విద్యుత్ షాక్ గురై ఇద్దరు రైతులు పూజారి మల్లప్ప, గాదె మోహన్‌రెడ్డిలు మృత్యువాత పడిన ఘటన మండల ప్రజలకు తెలిసిందే.శనివారం మృతుల కుటుంబాలనుస్థానిక ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు పరామర్శించారు. ఇరు వురు రైతుల పార్థీవ దేహాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. బాధితకుటుంబ సభ్యులనుఓదార్చి ధైర్యంచెప్పారు. విద్యుత్ షాక్‌తో మరణించిన రైతుకుటుంబాలను విద్యుత్ శాఖ అధికారులు ఆదుకు నేలా చూడాలని కోరారు.వీరివెంట ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ.45లక్షలతో సీసీ రోడ్డు పనులను శనివారం తుంకిబండతాండలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ భూమి పూజ చేసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ముందు చూపుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులను గుర్తించి అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాలూకా కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, నాయకులుశేఖర్, గోప్యానాయక్, పాండునాయక్, రామస్వామి, పోలే రాజు, రాములు, బాలు, శ్రీను, కిషన్, రమేష్, కేశ్యానాయక్ తదితరులు ఉన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన గిరిజన యువకుడు



**వెల్దండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీలోని ఈదమ్మ బండ తాండకు చెందిన నేనావత్ జోద్యా కానిస్టేబులుగా ఎంపికయ్యారు. 2018లో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో ఒక్క మార్కు తేడాతో పోవడంతో తిరిగి ప్రయత్నించి ఇటీవల వెలువడిన ఫలితాల్లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. తండాకు చెందిన జోద్యా కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో తండా వాసులు అభినందించారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివి లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కొమ్ము మధు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** విద్యార్థులు ఇష్టంతో చదివి తాము అనుకున్న లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిద్ధార్థా మోడల్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ ఘనంగా నిర్వహించారు. అభినందన సభ కార్యక్రమానికి ఎంపీపీ కొమ్ము మధు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఆటపాటలతో పాటు గురువుల బాధ్యత, విద్యా బోధన వంటి విధుల గురించి తెలుసుకోవడానికి ఇలాంటి స్వయం పరిపాలన దినోత్సవాలుఎంతో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం ఉత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాస్‌గౌడ్, ఏం.శివప్రసాద్, రమేష్‌గౌడ్, రామస్వామి,ఉపాధ్యాయులు ఉన్నారు.

## గట్టుకడుపల్లి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి , మాజీ ఎంపీ

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** గట్టుకడిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో శనివారం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.కమిటీతో పాటు పూజారులు వేశాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.లక్ష్మి వెంకటేశ్వర స్వామి మహిమాన్వితుడని గతంలో ఈ ఆలయ అభివృద్దికి ఎంతో కృషి చేశామన్నారు.గతంలోనే గట్టుపైకి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశామని పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.రాబోవు రోజుల్లో ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి కృషి చేస్తామన్నారు.మాజీ ఎంపీ రావుల జాతరలో కార్యకర్తలకు మిఠాయిలు బచ్చీసులు అందజేసి కార్యకర్తలను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ కృష్ణా నాయక్ మురళిధర్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ దేవేందర్ ఎస్సీ రమేష్ గొడుగు సత్యం శరత్ గోదా ఆంజనేయులు ప్రతాప్ పలువురు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.



# కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోండి

### -ప్రిన్సిపల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జీ డి.రాజేష్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జీ డి.రాజేష్‌బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మార్చి నెల 09న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా ప్రిన్సిపల్ డిస్టిక్ సెషన్స్ జడ్జీ డి.రాజేష్‌బాబు సూచించారు. శనివారం జిల్లా కోర్టులో న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది రాజేష్‌బాబు మాట్లాడుతూ సామరస్యంతో పరిష్కరించుకునే కేసులను జాతీయ లోక్ అదాలత్ దృష్టికి తీసుకొని రావాలని పోలీస్ అధికారులకు సూచించారు. కోర్టు కానిస్టేబుల్స్, ఎస్‌హెచ్ఓ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసులు ఇలాంటి కేసులను గుర్తించి లోక్ అదాలత్ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. జిల్లాలో 13,919 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, సివిల్, క్రిమినల్ కేసులు, మనీ రికవరి కేసు లాంటి కేసులు త్వరగా పరిష్కారమయ్యే విధంగాచూడాలని కోరారు. న్యాయమూర్తులందరు కేసుల పరిష్కారానికి ఉత్సాహంగా సిద్ధంగా ఉన్నారని, వారి యొక్క సేవలను వినియోగించుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా కేసులకుపరిష్కారాలు చూపాలని న్యాయమూర్తులు సబిత, కే.మమతారెడ్డి,పి.మౌనిక, కుమారిశ్రీనిధి మరియు అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీలు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పోలీస్ అధికారులు

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా ఏర్పాట్లు

- సీసీ కెమెరా నిఘాలో పరీక్షల నిర్వహణ
- నిముషం ఆలస్యమైన పరీక్షలకు అనుమతించబడుదు
- ఇంటర్ పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్, కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి



**కల్వకుర్తి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్నాయని ఇంటర్ పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్, కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పరీక్షల్లో ఉదయం 8.30 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, 9 గంటల తర్వాత ఒక్క నిముషం ఆలస్యమైన పరీక్ష కేంద్రాలకు అనుమతించబడదన్నారు. కల్వకుర్తి పట్టణంలో 7 పరీక్ష కేంద్రాలకు గాను 1549 విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. వైఆర్ఎం కళాశాలలో 380, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 200, న్యూఎరా కళాశాలలో 227, మహాత్మాజ్యోతిబా పూలే కళాశాలలో 203, ఊర్కొండ ఎంజెపీ కళాశాలలో 205, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో 128 విద్యార్థులకు ఆయా పరీక్ష కేంద్రాల్లో నిర్వహించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఇతరులను ఎవ్వ రిని పరీక్ష కేంద్రాల వద్దకు అనుమతించబోమని సురేందర్‌రెడ్డి పేర్కొ న్నారు. కార్యక్రమంలో పరీక్షల కస్టోడియన్ వేణయ్య, అధ్యాపకులు సదా నందం, రాజేష్, మల్లేష్, రమాకాంత్, నయీం,శ్రీనివాస్,బాల్‌రాజు,భీమేష్,గిరిబాబు,సంతోష్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం!

- చదువుతోనే పేదరిక నిర్మూలన..
- ఉప్పల ట్రస్ట్ ద్వారా 5600 మందికి ఉన్నత విద్య అందించాం..
- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** చదువుతో పేదరికాన్ని నిర్మూలించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు. శనివారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఆవరణలో సరస్వతి దేవీ విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాల తారతమ్యం లేకుండా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్న గురువులను పూజించాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను పూజించాలని,విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఉప్పల ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 5600 విద్యార్థులకు విద్యను అందించానని, రూ.1.28కోట్లను విద్యార్థుల ఉన్నత విద్యకై ఖర్చు చేసినట్లు తెలిపారు. కరోనా సమయంలో రూ.2కోట్ల వరకు వెచ్చించి కిట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, గూడు లేని వారికి ఎంతో మంది నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చామన్నారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం,కడ్తాల్ జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, కల్వకుర్తి వైస్ చైర్మన్ షాహేద్, ఎంపీటీసీ సంతోష మల్లేష్, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి,భారత జాగృతి విద్యార్థి విభాగం అధ్యక్షులు దారమోని గణేష్,వట్టెపు కిశోర్, గోపాల్‌నాయక్, లింగం, గ్రామస్తులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల వెంకటేష్



విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# భవిష్యత్తులో ఉన్నతమైన స్థానానికి ఎదగాలి : ఎంఈఓ

**రాజాపూర్,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా కల్లేపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ మేరకు విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. శనివారం కల్లేపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటయ్య మాట్లాడుతూ, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందన్నారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయాల్లో స్వయం అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందన్నారు. విద్యార్థులు అందరు వారి జీవితాల్లో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తెచ్చే విధంగా మీ భవిష్యత్తు ఉండాలన్నారు. విద్యా ర్థులు భవిష్యత్తులో ఉన్న తమైన స్థానానికి ఎదగాలంటే విద్యతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరం అన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈఓ వెంకటయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌గౌడ్ బహుమతులు అందజేశారు. డీఈఓగాపూజిత, ఎంఈఓగా అక్షిత,జిహెచ్ఎంగా విజయ్, హెచ్ఎంగా హరిబాబుతో పాటు 25 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులుగా వ్యవహ రించారు. కార్యక్రమంలో తెలుగుపండిత్ కె. జంగయ్య,హిందీ పండిత్ వేణుగోపాల్, ఎస్‌జిటిలు రవింద్రనాయక్, సుజాత, ప్రసన్నలక్ష్మి, నాగయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

## ఆత్మకూరులో ఫోక్సో కేసు నమోదు

**ఆత్మకూర్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ యువతిని అదే గ్రామానికి చెందిన మరో యువకుడు ప్రేమ పేరుతో మోసం చేసిన్నందుకుగాను అమ్మాయి తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు ఈ నెల 22వ తేదీన కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపినట్లుగా ఆత్మకూరు ఎస్సై నరేందర్ తెలిపారు.కేసు నమోదు చేసిన తర్వాత శుక్రవారం రోజు అమ్మాయి తిరిగి తల్లిదండ్రుల వద్దకు చేరుకొని ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను సంప్రదించడం గా ఫోక్ షో కేసు నమోదు చేసి ఆత్మకూర్ మినీ స్టేట్ ముందు హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించడంతో రిమాండ్కు తరలించినట్లుగా ఎస్సై తెలిపారు.

## నాణ్యమైన పురుగుల మందులను రైతులకు అమ్మాలి

**ఇటిక్యాల ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని డీలర్లు ఫర్టిలైజర్ షాపులలో రైతులకు నాణ్యమైన పురుగుల మందులు అమ్మాలని అలాగే అన్ని రకాల రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని మండల వ్యవసాయ అధికార డీలర్లను ఆదేశించారు. శనివారం మండల ఫర్టిలైజర్ డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అయూబ్ మాట్లాడుతూ ఓఎల్ ఎంఎస్‌లో పురుగులమందు తీసుకోవాలనిఅలాగే విత్తనాలు,ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యాపార లావాదేవీలపై డీలర్లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఫర్టిలైజర్ షాపుల డీలర్లు పాల్గొన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వెల్దండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యా యురాలుగా బి.తేజస్విని,ఎంఈఓగా ఎం.ఇందు, డీఈఓగా పి.వెంకటేష్, కలెక్టర్‌గా జి.వైష్ణవితో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటివిద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.పాఠశాలప్రధానో పాధ్యాయులుచంద్రుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభ,సృజనాత్మకను వెలికితీసి నిరూపించుకోవడానికి చక్కటి వేదిక అని అన్నారు. సబ్జెక్టుల వారిగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానంచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్లకు భూమి పూజ చేసిన జెడ్పీచైర్ పర్సన్

**మల్దకల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ సహకారంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద 45 లక్షల రూపాయలు నిధులతో గ్రామంలో పలు వీధులలో సిసి రోడ్లు పనులకు జెడ్పిచైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ చేతులమీదుగా కొబ్బరికాయ కొట్టి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిచైర్ పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ గ్రామంలో సరైన రోడ్లు లేకపోవడంతో పురవీధులలో మురుగునీటి సమస్యతో బాధపడుతున్న విషయంతన దృష్టిఇకి తీసుకురావడంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తు జెడ్పి చైర్‌పర్సన్ సరితమ్మ సిసి రోడ్లు పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్‌రెడ్డి, శేక్షావలి, పెదొడ్డి రామకృష్ణ, సద్దనోముపల్లి గోపాల్, ఎల్కూర్ తిమ్మప్ప, నరసింహులు, జంగం శేఖరయ్య, ఆర్.నాగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**పెబ్బేరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సముచిత స్థానం కల్పిస్తూ శనివారం నియమించారు. అందులో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి సంబరాలను జరుపుకున్నారు. క్యాబినెట్ హోదాతో కూడిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా డా.జిల్లెల చిన్నారెడ్డిని నియమించిన సందర్భంగా కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు,ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటికను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



స్మశాన వాటిక అభివృద్ధి పనుల పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాలను అనుసారం ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధి పనుల పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సతీష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్.కౌన్సిలర్లు వెంకటేష్,బ్రహ్మం,విభూది నారాయణ, లక్ష్మీరవి, సుమిత్ర యాదగిరి కాంగ్రెస్ నాయకులు కృష్ణ బాబు,మన్యంకొండ,లతీఫ్,అస్లాం,మన్సూర్ అలీ,జహంగీర్,ఫజల్,సమీర్,సోఫీ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**అలంపూర్ ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** వడ్డేపల్లి మండలం శాంతినగర్‌లోని ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని హెచ్ఎం శామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ నరసింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా ప్రసన్న, డీఈఓగా శివప్రసాద్, ఎంఈఓగా చరణ్ తేజ ప్రధానోపాధ్యాయుడుగా యూనీస్ వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగశేషన్న, సురేశ్, అజయకుమారి, జావేద్, దావీదు,జనార్దన్,చెన్నారెడ్డి, శేషమ్మ, కళ్యాణి, నాగజ్యోతి, రూపభాయ్, శ్రావణి, సిఆర్పీ నాగేశ్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రయం పిల్లలకు బుక్కులు, పెన్నులు పంపిణీ




**ఇటిక్యాల ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్ కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య గద్వాల జిల్లా కేంద్రంలోని అనాథ ఆశ్రయం పిల్లలకు బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు. అసిస్టెంట్ డీజీపీ స్వాతి లక్రా ఉత్తర్వుల మేరకు కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా శనివారం పదవ బెటాలియన్ కమాండెంట్ మరియు సిబ్బంది గద్వాలలో ఉన్న అనాథ పిల్లల ఆశ్రమాన్ని సందర్శించి ఈ సందర్భంగా కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య చేతుల మీదుగా వారికి డిక్షనరీలు, ఛార్ట్స్, బుక్స్ డ్రైవింగ్ టేబుల్స్, షూస్, పెన్స్, పెన్సిల్స్ తిను బండారాలు పండ్లు బిస్కెట్‌లనుపంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ రఫిక్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శివస్వాముల మహాపడిపూజ



**కోయిల్‌కొండ,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో శనివారం జ్యోతిర్లింగాల ద్వాదశ శివస్వాముల మహాపడి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివస్వాముల గురుస్వామి కనాయపల్లి శివకుమార్ హాజరై మహా పడిపూజ కార్యక్రమాన్ని కొనసాగించారు. ముందుగా స్వామివారిని ప్రత్యేక అలంకరణగా తీర్చిదిద్దారు. స్వామివారికి నైవేద్యం, అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శివస్వాముల మహా పడిపూజ కార్యక్రమానికి మండలం నుంచి శివస్వాములు భారీగా తరలివచ్చారు. శివస్వాముల ఆట, పాట భజన సంకీర్తనలతో గార్లపాడు గ్రామం అంతా శివనామస్మరణతో హోరెత్తిపోయింది. శివస్వాముల మహా పడిపూజను తిలకించడానికి గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చంద్రశేఖర్ చారి, హోటల్ యాదయ్య, బి. యాదయ్య, పి.సాయిలు, రాజుగౌడ్, కృష్ణప్రభ,చెన్నకేశవులు,గార్లపాడ్ గ్రామశివస్వాములు,శంకర్, హరికృష్ణ, ఎం.చిన్నరాములు,రాజు,వెంకటేష్,కె.శివకుమార్, కృష్ణకాంత్, భీమరాయుడు, ఎం.అభినవ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**రేవల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రేవల్లి మండల కేంద్రంలో శనివారం మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే మెగారెడ్డి ఆర్థిక సాయం అంద జేశారు. రేవల్లి గ్రామానికి చెందిన బోర్ల దాసు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెగారెడ్డి వారి కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్య శిలారెడ్డి, మండల అధ్యక్షుడు పర్వతాలు, మృతుడి కుటుంబానికి వారి అనుచరుల ద్వారా బాధిత కుటుంబానికి రూ.5వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వారాల పర్వతాలు,సురేశ్, బాలయ్య, దేవయ్య,సుధాకర్, కాజా దాది పర్వతాలు,శ్రీను,ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

**నారాయణపేట ,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** జిల్లా న్యాయసేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మొగ్దుంపూరం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సు ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్‌కుమార్, డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతిగౌడ్, డి. దత్తాత్రేయ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో అందరికి సమాన అవకాశాలు కల్పించిందని అన్నారు. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలందరు తమ హక్కులను నిర్భయంగా పొందుతారని అన్నారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్ళ, పేదవాళ్ళ అని తేడా లేదని, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత, వివిధ ప్రభుత్వ పథకాల, అక్షరాస్యత, చట్టపరమైన అవగాహన ముఖ్యంగా సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్య వివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సు లో పెళ్లిళ్ల చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లిదండ్రుల నిర్వహణ ఆడది అబల కాదు ఆదిశక్తి, స్త్రీ, పురుషాధిక్యత, వరకట్న వేధింపులు, సచ సెంటర్, వోల్డీగేహోమ్, ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్,గ్రామసర్పంచ్, సచసెంటర్ క్రాంతి,పోలీస్ అధికారి, పారా లీగల్‌వాలంటీర్లు,అంగన్‌వాడి,ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### అనుమానితులంటూ సోషల్ మీడియాలో హల్‌చల్

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలలో పిల్లలను ఎత్తుకు వెళుతున్నారంటూ సోషల్ మీడియాలో హల్‌చల్ కావడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆయా గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తున్నారని గత కొద్ది రోజులుగా మండలంలో ఆయా గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ గ్రామంలో పిల్లలను ఎత్తుకు వెళ్లే వాళ్ల వచ్చారంటూ జోరుగా ప్రచారం కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా శుక్రవారం లాల్‌కోట గ్రామంలో అనుమానిత వ్యక్తి సంచారంతో గ్రామస్తులు అతని పట్టుకుని వివరాలు అడిగిన చెప్పకపోవడంతో పిల్లలను ఎత్తుకుపోయే వ్యక్తి అంటూ గ్రామస్తులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై ఎస్సై ఆర్.శేఖర్‌ను సంప్రదించగా మండలంలోని ప్రజలు సోషల్ మీడియాలో పిల్లలను ఎత్తుకువెళ్లే వారంటూ ప్రచారం జరుగుతున్న వాటిపై అప్రమత్తంగా ఉండాలని ఈ వదంతులను నమ్మకూడదని ఆయన తెలిపారు. లాల్ కోట గ్రామంలో అనుమానిత వ్యక్తిని విచారించగా నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని ఇతని పేరు వకుడోత్ శ్రీనునాయక్ అలియాస్ శంకర్ నాయక్ అని ఇతని కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా తెలుసుకోగా గత కొద్ది రోజులుగా ఇతనికి మతిస్థిమితం లేక ఇంటి వద్ద ఉండకుండా ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్సై తెలిపారు.ఎవరైనా మండలంలోని ఆయా గ్రామాలలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచార ఇవ్వాలని ఎస్సై మండల ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని ఎస్సై తెలిపారు.

### కన్నుల పండువగా జములమ్మ రథోత్సవం



**అలంపూర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంచుపాడు గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ జములమ్మ జాతర సందర్భంగా అమ్మవారి రథోత్స వ కార్యక్రమం పురవీధుల్లో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా సాగింది. ఈ రథోత్స వంకార్యక్రమానికి ఎమ్మెల్యేవిజయుడు హాజర య్యారు. భారతాల పౌర్ణమి పురస్కరించుకుని ప్రతి ఏడాది జములమ్మ జాతర నిర్వహించడంఆనవాయితీగా కొనసాగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచు శేషన్‌గౌడ్, రామాచారి, వద్దేమాన్ సుధాకర్‌రెడ్డి, నాయకులు కిషోర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డి ఎంపిక పట్ల హర్షం

**అమరచింత ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా మాజీ మంత్రివర్యులు జిల్లెల చిన్నారెడ్డిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఎంపిక పట్ల వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయూబ్‌ఖాన్ శనివారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉండి కార్యకర్తలకు అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి చిన్నారెడ్డి అని ఆయన చేసిన కృషికి కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రా నేతలు సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ గుర్తించి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాష్ట్ర పిసిసి కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు.

### నేడు బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

**లింగాల,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** నేడు అచ్చంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు శనివారం సింగిల్ విండో ఛైర్మన్ హన్మంతురెడ్డి తెలిపారు. సమావేశం ఆదివారం బికె ప్యాలెస్ లింగాల రోడ్డులో సమావేశం ఉంటుందని తెలిపారు. సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హాజరవుతారని మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

### భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ కుమారుని వివాహానికి హాజరైన చైర్మన్

**భూత్పూర్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ బి సురేందర్‌రెడ్డి కుమారిని వివాహం శనివారం మన్నెగూడలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్,ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిటీసీ మేకల సత్య నారాయణతదితరులు హాజరైనూతన వధూవరుల్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

### రైతు బంధు నిధులను పక్కదారి పట్టించిన ఏఈఓ?!

**ఏఈఓని సస్పెండ్ చేసి రెండు రోజులైనా మీడియాకు సమాచారం ఇవ్వని వ్యవసాయ శాఖ అధికారులు**

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బలిగెర గ్రామ వ్యవసాయ అధికారి 64 మంది అర్హులైన రైతులకు చెందిన బ్యాంకు ఖాతాల వివరాలు వ్యవసాయ శాఖకు పంపకుండా బినామి బ్యాంక్ ఖాతాలు పంపి 36 లక్షలు కాజేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని గుర్తించిన ఓ రైతు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా రికార్డుల్లో పాస్ బుక్ నెంబర్లు సరిగా ఉన్న నగదు ఇతరులకు పడుతున్నట్లు గుర్తించి బదిరాలైన ఏఈఓ దివ్యను రెండు రోజుల క్రితం సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయ అధికారులు మీడియాకు తెలపకుండా గోప్యంగా ఉంచారు.

# మోడీ పాలనలో అభివృద్ధి కనిపిస్తోంది

**● విజయ సంకల్ప యాత్రలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి**



బిజినపల్లిలో విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న నాయకులు

**బిజినేపల్లి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మోడీ పాలనలో అభివృద్ధి కనిపిస్తోందని గ్రామ పంచాయతీలకు కేంద్రం నిధులిస్తున్నట్లు సర్పంచ్‌లు కూడా చెప్పడం మోడీ పాలనకు గీటురాయి వంటిదని ఎమ్మెల్సీ ఏవి ఎన్‌రెడ్డి అన్నారు. బిజెపి నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర శనివారం బిజినేపల్లికి చేరింది. ఎమ్మెల్సీ ఏవిఎన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకోసం మేమున్నామంటూ కదులుతున్నారని, రాష్ట్రంలో అత్యధిక ఎంపి స్థానాలు బిజెపికే వస్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు. యాత్ర సాగుతున్న ప్రతి పల్లెల్లోని ప్రజలు దివ్యమైన రామ మందిర నిర్మాణాన్ని పూర్తి చేసిన మోదీకే మద్దతని స్పష్టంగా చెబుతున్నారన్నారు. పార్లమెంట్ ఇంఛార్జి బంగారు శృతి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి నిర్వహిస్తున్న విజయసంకల్ప యాత్రకు పార్టీలకతీతంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారని వివరించారు. విజయ సంకల్ప యాత్ర పొడుగునా తెలంగాణ ప్రజలు అబ్‌కీ ఆర్ చార్ సౌ పార్ అంటూ ఫిర్ ఏక్ బార్ అంటే మోడీ సర్కార్ అంటూ బదులిస్తున్నారంటూ ఆనందం వ్యక్తంచేశారు.బిజెపి రాష్ట్ర నాయకులు దిలీప్ ఆచారి మాట్లాడుతూ రాముడి విగ్రహ ప్రతిష్టలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనకపోవడంతో గ్రామాల్లోని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశ ప్రధాన మంత్రిగా, 140 కోట్ల ప్రజల ప్రతినిధిగా నిష్టతో నరేంద్రమోడీ పూజలో పాల్గొంటే ప్రతిపక్ష పార్టీలు రాజకీయంగా చేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నా ప్రతిపక్షాలకు బుద్ధి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుండి గట్టెక్కారని ప్రధానివిజయాలను ఏకరువు పెట్టారు.కాంగ్రెస్ అంటేనే అవినీతి, కుంభకోణాలు,వంశపరంపర్య రాజకీయాలు,ఓటు బ్యాంకు రాజకీయాలు, హిందువుల మనోభావాలను దెబ్బతీసే రాజకీయాలకు పాల్పడడం తప్ప వేరే ఏం లేదని తీవ్రంగా దూషించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు భూషణ్,నాయకులు తిరుపతయ్య, జున్ను బాలస్వామి, వెంకట రావు, నారాయణచారి, వెంకట్‌రాములుగౌడ్, చంద్రకళ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది



ప్రజా సంకల్ప యాత్రలో ప్రసంగిస్తున్న బంగారు శృతి

**వనపర్తి ప్రతినిధి / ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు అబద్ధపు హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని బంగారు శృతి అన్నారు.ప్రజాసంకల్ప యాత్రలో పాల్గొని ప్రసంగించారు.దేశంలో మోడీని ఓడించే సత్తా ఏ నాయకుడికి లేదని ప్రపంచమంతా మళ్లీ మోడీ ప్రధాని కావాలని ఎదురుచూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు అందజేస్తామని కేవలం ఉచిత బస్సు పథకాన్ని మాత్రమే అమలు చేసిందని ఈ పథకంతో మహిళలు వారు వారి కొట్టుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన మహిళలకు ఒక్కొక్కరికి 2500 ఇస్తామని మాట తప్పారన్నారు.రైతులకు రైతు బంధం పథకం ద్వారా ఎకరాకు 15000 ఇస్తామని పదివేల రూపాయలుకూడా ఇవ్వలేకపోతున్నారని విమర్శించారు .2014లో ప్రధానిగా గెలిచిన మోడీ దేశంలోని మహిళలందరూ ఆత్మ గౌరవంతో బ్రతకాలని ఇంటింటికి మరుగుదోడ్లను ఏర్పాటు చేశారన్నారు.మహిళలు కట్టెల పొయిలపై వంటలు చేస్తూ అనారోగ్యం పాలవుతున్నారని మహిళలందరికీ సిలిండర్లు అందజేసి ఆ బాధను తప్పించారన్నారు. ఈ దేశం భద్రతతో పాటు సురక్షితంగా అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మోడీ ప్రధాని కావాలన్నారు.500 ఎందుకు యావత్ హిందూ సమాజం ఎదురుచూసిన అయోధ్యలో రామాలయం ప్రధాని మోడీ నిర్మించి భారతదేశాన్ని ఒకతాటిపైకి తెచ్చారని ప్రతి గ్రామంలో శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేసి జాతిని అంతటీని ఒక తాటిపైకి తెచ్చారన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించి నరేంద్ర మోడీని బలపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి జిల్లా నాయకులు అనుజ్ఞారెడ్డి వెంకట్ రెడ్డి ఆశన్న బుచ్చిబాబు గౌడ్ విక్రమ్ గోపి తదితరులు ఉన్నారు.

## విశ్వకర్మ యోజన (పథకం)పై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** సంప్రదాయ చేతి వృత్తుల వారిని,హస్తకళాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ,వారి యొక్క నైపుణ్యాలను పెంపొందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన (పథకం)పై ప్రజల్లోఅవగాహన పెంపొందించాలని జిల్లా స్థాయి అవగాహన సదస్సు మంగళవారం 29.2.2024 తేదీన తరుణీ హాల్,రాజీవ్ చౌక్,వనపర్తి నందుఎంఎస్ఎంఈ(మైక్రో,స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్) అభివృద్ధి కార్యాలయం,హైదరాబాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం, వనపర్తి సహకారంతో నిర్వహించబడును.ఈ పథకం ఉద్దే శ్యాలు, ప్రయోజనాలను వివరించబడును.అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆన్‌లైన్లో ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై అవగాహన కల్పిస్తారు కమ్మరులు,స్వర్ణకారులు, కమ్మ రులు, వడ్రంగులు, శిల్పులు,చేతి వృత్తుల వారు,హస్తకళాకారులు వంటి 18 కేటగిరీలలో పని చేస్తున్న వారు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చున్నారు. వడ్రంగులు,పడవల తయారీదారులు,కమ్మరులు,తాళాలు తయారీదారులు, బంగారం/వెండి ఆభరణాలపని చేసేవారు.శిల్పులు,చర్మకారులు,తాపీ పని వారు,చీపురు తయారీదారులు,రజకులు,దుస్తులు కుట్టే దర్జీలు,చేపల వలలు తయారుచేసే వారు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా స్వయం ఉపాధి ఏర్పర్చు కోవాలకునే చేతివృత్తిదారులు,హస్త కళాకారులకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం 5 రోజుల పాటు నైపుణ్యంలో అడ్వాన్సు శిక్షణ అందించడం జరుగుతుందని,శిఖణ కాలంలో రోజుకు 500 రూపాయల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని మరియు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రం,గుర్తింపు కార్డు జారీ చేయబడు తుందన్నారు. అంతేకాకుండా వృత్తి పరికరాలు సమకూర్చుకునేందుకు వీలుగా టూల్ కిట్ కోసం 15000 రూపాయం ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు.అబ్దిదారులు నామమాత్రంగా కేవలం ఐదు శాతం వడ్డీ పై రుణ సదుపాయం పొందవచ్చని ఆయన సూచించారు.విశ్వకర్మలు తయారు చేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని అన్నారు.ఇలా అనేక ప్రయోజనాలతో కూడుకుని ఉన్న పీ.ఎం.విశ్వకర్మ పథకం గురించి గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహిస్తూ,అర్హులైన ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందేలా చొరవ చూపాలని బి.శ్రీధర్ కోరారు.

### శనైశ్చరస్వామికి తిల, తైలాభిషేక పూజలు



**బిజినేపల్లి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** నంది వడ్డెమాన్ గ్రామంలో మాఘమాసం శనివారం పౌర్ణమినాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల, అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి మాట్లాడుతూ మాఘమాసంలో శనేశ్వరస్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేష పుణ్య ఫలితం అన్నారు. మాఘమాసంలో శనివారం పౌర్ణమిరావడం, భక్తుల జన్మరిత్యా, గోచార రిత్యా అర్ధాష్టమ శని, అష్టమ శని, ఏలినాటి శనిగ్రహ దోషాలు తొలగుటకు, శనిగ్రహ శాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వెల నూనె, జిల్లెడుపూలు,జమ్మిఆకులతో పూజలు చేయించారు. బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుండిస్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తర అర్చనలు పూజలు చేశారు. శివస్వాములు పరమశివుని పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌గోపాలరావు,గ్రామఆలయ కమిటి సభ్యులు, వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్ ఉమామహేశ్వర్‌రావు, జయంత్, సాయి, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మన్యంకొండ జాతరలో యూత్ రెడ్ క్రాస్ సేవలు

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ శ్రీ స్వామివారి బ్రహ్మోత్స వం జాతరలో ప్రతి సంవత్స రం రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొని వివిధ సేవాకార్యక్రమాలలో పాల్గొని భక్తులకు సేవలు అందిస్తున్నామని రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ తెలిపారు. భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథోత్స వం రోజైన శనివారం రెడ్ క్రాస్ సొసైటి మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ డిగ్రీ కాలేజీ నుండి 80 మంది, పాలమూరు యూనివర్సిటీ నుండి 20 మంది మొత్తం 100 మంది యూత్ రెడ్ క్రాస్ వాలం టీర్లు పాల్గొని భక్తులకు సేవలందించాలరు. స్వామి వారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా వారిని క్యూలైన్‌లో క్రమ పద్ధతిలో వెళ్లే విధంగా తోడ్పాటు అందించారు. భక్తులకు త్రాగునీరు, అన్న ప్రసాదములు, వడ్డించడంతో యూత్ రెడ్ క్రాస్ మెంబర్స్ తమ యొక్క సేవా కార్యక్రమాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్స రం కూడా మన్యంకొండకు యూత్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్స్ తప్పకుండా పాల్గొని భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా తమ వంతు సేవలుచేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.విజయకుమార్,యూత్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, యూత్ క్రాస్ కోఆర్డినేటర్ ఎంసీ మెంబర్ డా.సి.బాబుల్‌రెడ్డి, క్రాస్ స్టాప్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



### రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి ఆదర్శప్రాయుడు

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**



**కొత్తకోట ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** రాజా బహుదూర్ వెంకట్రామిరెడ్డి అందరికి ఆదర్శప్రాయుడు ఆయన సేవలు ఎలలేనివని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కొనియాడారు. శనివారం కొత్తకోట మండలం విలియం కొండ స్టేజి సమీపంలో ఉన్న రాజా బహదూర్ వెంకటరామరెడ్డి మోడల్ హై స్కూల్‌లో 26వ వార్షికోత్స వ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజా బహుదూర్ వెంకట్రామిరెడ్డి విద్యకు చాలా ప్రాధాన్యత ఇచ్చారని అందులో భాగంగా ఈ విద్యాసంస్థలే అని అన్నారు. హైదరాబాద్ మహనగరంలో పేద విద్యార్థులు చదువుకునేందుకు హస్టల్ ఏర్పాటు చేసి ఉచితంగా భోజన వసతి కల్పించారని గుర్తు చేశారు. అలాగే ఆయన నెలకొల్పిన పాఠశాలలో చదివిన వారంతా మేధావులు అయ్యారని మరికొందరు ముఖ్యమంత్రి కానుంచి మంత్రుల వరకు పదవులు చేశారని చెప్పుకొచ్చారు. అలాగే ప్రతి ఏటా ఈ పాఠశాలలో వంద శాతం ఫలితాలు రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ పాఠశాలను ఎం అవసరం ఉన్న మా ప్రభుత్వం ద్వారా సాయం చేయడానికి సిద్ధంగాఉన్నామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతికి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామలింగేశ్వర్‌రెడ్డి,ప్రెసిడెంట్ వెంకట్‌రంగారెడ్డి, కన్వీనర్ సుకన్య రెడ్డి,రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణరెడ్డి, గోకరయ్య, సంద వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

### కేటీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కొల్లాపూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆఇవారం నిర్వహించే నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా చిన్నారెడ్డి ఎంపిక పట్ల హర్షం



గోపాలపేటలో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు

**గోపాలపేట,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాకు మచ్చలేని నాయకుడు నీతికి నిజాయితీకి కేరాఫ్ డాక్టర్ చిన్నారెడ్డి,అందరి మండలాలు ప్రజల గుండెల్లో నిజాయితీగా నిలిచిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి,తన క్రమశిక్షణ నిజాయితే నిదర్శనం 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో మచ్చలేని నాయకుడుగా నిలిచిన డాక్టర్ జిల్లెల్లచిన్నారెడ్డి కి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినెట్ హోదాతో కూడిన ప్లానింగ్ బోర్డ్ చైర్మన్‌గా నియామకం అందజేయడం గర్వించదగ్గ విషయమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.వనపర్తి జిల్లాకు ప్లానింగ్ బోర్డు చైర్మన్గా ఎన్నికైన డాక్టర్ జిలాల చిన్నారెడ్డి ఎన్నిక కావడం పట్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.గోపాలపేట బస్టాండ్ లో వాన సంచారాలు కాలుస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ వనపర్తి జిల్లా ఆర్ టి ఐ చైర్మన్ కొంకి రమేష్ గోపాలపేట రేవేల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శిలారెడ్డి శివన్న నాగేషి సుధాకర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



**రేవల్లి,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** రేవల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి పదవిని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం హర్షం వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు మాట్లాడుతూ...మంత్రివర్యులు డాక్టర్ జిల్లాల చిన్నారెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలంగాణ సమాజానికి ఎనలేని సేవలందించినటువంటి డాక్టర్ చిన్నారెడ్డికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు పదవిని ఇచ్చినందుకు సోనియా గాంధీకి మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు మల్లు రవి వనపర్తి శాసనసభ సభ్యులు తూడి మేఘా రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు ఈ యొక్క పదవిని ప్రజలకు ఎల్లవేళలాఅందుబాటులో ఉంటూసుపరిపాలన దిశగా సేవలందరించాలని కోరుకుంటున్నాము.ఈ సందర్భంగా రేవల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బాణసంచాలు కాల్చుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఎంపిటిసి సభ్యులు వంకేశ్వరం అంజనమ్మ రాములు,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కోడిగంటి చిన్నారెడ్డి,రేవల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేబంగారు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేశవులు,ఇతర గ్రామాల నుంచి వచ్చినటువంటి రాజశేఖర్,వెంకటస్వామి గౌడ్ శ్రీశైలం,కేశవులు,సైదులు,వెంకటయ్య బాలయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్ చక్రవర్తి మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దతన పాల్గొనడం జరిగింది.

### పేటలో రెండు గంటల విద్యుత్ అంతరాయం

**నారాయణపేట,ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** పట్టణంలో చిల్డ్రన్స్ ఆసుపత్రిలో 11 కెవి ఫీడర్ మరమ్మతు పనుల్లో భాగంగా ఆదివారం ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ మహ్మద్ రఫీ తెలిపారు. ఎస్పీ కార్యాలయం నుండి స్థానిక కోర్టు వరకు హాజికన్‌పేట, రవిలేజ స్కూల్, ఓల్డ్ బస్టాండ్ ఏరియా మున్సిపల్ కాంప్లెక్స్, ఇంద్ర భవన్ హోటల్ ఏరియా, చిల్డ్రన్ ఆసుపత్రి వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు, సహకరించాలని కోరారు.

### సైన్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థిని ప్రతిభ



**బాలానగర్,ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** పాలమూరు జిల్లా కేంద్రంలో శుక్రవారం డ్రీమ్ సైన్స్ టాలెంట్ టెస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థిని బి. రోహిణి ప్రతిభ కనబరిచింది. బాలానగర్ మండల కేంద్రానికి చెందిన మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నరేవల్లికి చెందిన బి.రోహిణి 8వ తరగతి తెలుగు మీడియంలో ప్రథమ బహుమతి పొందింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం శనివారం రోహిణిని అభినందించారు. అదే పాఠశాలకు చెందిన అమరేంద్ర సాగర్ అనే ఉపాధ్యాయుడు ప్రోత్సా హకంగా రూ. 1000 అందజేశారు.

### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేత

**లింగాల,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మాగనూరు మండల కేంద్రంలోని ఉన్న ఉన్నత పాఠశాలలను 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు చల్లా వంశీచందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు పరీక్ష సమయంలో ఏకాగ్రతగాచదవాలని ఉన్నతచదువులు చదవడానికి తనుసహకనిస్తానని మక్తల్ నియోజకవర్గంలోని విద్యార్థులందరూ ఎవరైతే పదవ తరగతి పరీక్షలో 10 గ్రేడ్ సాధించిన వారికి డ్రిప్ సిస్టంద్వారా పేరు ఎంపిక చేసి 2 లక్షల నూటపదహారు రూపాయలుబహుమతిగా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, సర్పంచ్ రాజు,కార్యకర్తలు,పాఠశాలప్రధానోపాధ్యాయులు నర్సింలు పాల్గొన్నారు.

### ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి24 ప్రభాతవార్త:** ఒకరోజు ఉపాధ్యాయులైన విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉంటూ తరగతి గదిలో పాఠాలను బోధించి చాలా చక్కగా విద్యార్థులకు పాఠాలను బోధించడం జరిగింది. విద్యార్థులు చాలా సంతోషంగా గడపడం జరిగింది. హెడ్మాస్టర్‌గా అమృతవర్షిణి, కలెక్టర్‌గా సురేఖ, డీఈఓగా శిరీష, ఎంఈఓగా శివలీల వివిధ విషయాలు వారిగా ఉపాధ్యాయులుపాత్ర నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధీర్, అరుణజ్యోతి, డి. ప్రసన్న, రేణుక, కుద్దుస్, నసీరొద్దిన్, రఫీక్, సుభాషిణి, ఖాజామైనొద్దిన్, నఫీ సున్నిసా, పరంజ్యోతి పిఈటి,జూనియన్ అసిస్టెంట్ మధు కిరణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉర్దూ మీడియంలో ప్రధానోపాధ్యాయులుగా రాబియా, కలెక్టర్‌గా సమీన్‌ఖాన్,ఎమ్మెల్యేగా హాజీరబేగం, ఎంఈఓగా నిషాద్‌లు ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించారు.

